ఆంధ్రజ్యోతి 21 APR 2018



నిరసన ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న ఐటీఐ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ చంద్రరావు

## ఐటీఐ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

**యానాం, ఏప్రిల్ 20:** జమ్మూ కాశ్మీర్‌కు చెందిన చిన్నారి ఆసిఫాపై అత్యాచారం, హత్యను నిరసిస్తూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ ప్రభుత్వ ఐటీఐ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన ర్యాలీని చేపట్టారు. ఐటీఐ ప్రాంగణం వద్ద ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కర్రి అరుణకుమారి నేతృత్వంలో జరిగిన ఈ ర్యాలీని ఐటీఐ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ లంకా చంద్రరావు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు యానాం వీధుల్లో నిరసన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ చింతపల్లి కృష్ణసుధాకర్, ఐటీఐ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**కొవ్వొత్తుల ర్యాలీ:** యానాం వీధుల్లో పలువురు యువకులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. జమ్మూకశ్మీర్‌లో చిన్నారి అత్యాచారం, హత్య కేసులో న్యాయం కోసం యానాం యువత పాతబస్టాండ్ నుంచి యానాం వీధుల్లో కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో యానాం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎంఏ సిరాజుద్దీన్ పాల్గొని మాట్లాడారు. ఈ ర్యాలీలో యువకులు దయ, నవాజ్ దిల్, షేక్ అబ్దుల్, అర్జుని దినేశ్, గౌస్, మల్లాడి సురేష్‌వర్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడు నవోదయలో ఆరో తరగతికి ప్రవేశ పరీక్ష

**మెట్టకూరు (యానాం) ఏప్రిల్ 20:** యానాం శివారు మెట్టకూరులో గల జవహర్ నవోదయ విద్యాలయలో 6 తరగతి ప్రవేశ పరీక్ష శనివారం నిర్వహించనున్నట్టు ప్రిన్సిపాల్ యం.అనురాధ తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు హాల్ టిక్కెట్లను మినీ సివిల్ స్టేషన్‌లో గల కేవీపీ కంప్యూటర్ సెంటర్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు నేరుగా నవోదయ విద్యాలయలో సంప్రదించాలన్నారు.



మంచినీటి కాలువలను పరిశీలిస్తున్న మంత్రి మల్లాడి

## మంచినీటి చెరువుల పరిశీలన

**యానాం, ఏప్రిల్ 20:** యానాం నియోజకవర్గంలోని ప్రజలకు మంచినీటిని అందించే అంశాలపై తూర్పుగోదావరి కలెక్టర్ కార్తికేయ మిశ్రాతో పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు సమీక్షించారు. యానాంలోని మంచినీటి పరిస్థితిపై వివరించారు. యానాంలో ప్రస్తుతం నీటి ఎద్దడికి సంబంధించిన వాస్తవ పరిస్థితులను ఫొటోలతో సహ కలెక్టర్‌కు వివరించారు. మరో ఐదు రోజులపాటు నీటిని విడుదల చేయాలని కలెక్టర్‌ను మంత్రి మల్లాడి కోరారు. అనంతరం మంత్రి అధికారులతో కలిసి ఇసుక కాలువ, దరియాలతిప్ప, కనకాలపేట, మెట్టకూరు, వల్లి చెరువు తదితర ప్రాంతాల్లో మంచినీటి చెరువులను పరిశీలించారు. ఆయన వెంట పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు, యానాం ప్రజాపనులశాఖ ఈఈ రామ్‌దాస్ తదితరులున్నారు.

## పాల సిబ్బందిని విద్యాశాఖకు బదలాయించేలా కృషి



**యానాం, ఏప్రిల్ 20:** పుదుచ్చేరి రాష్ట్రవ్యాప్తంగా వివిధ పాఠశాలల్లో రాజీవ్‌గాంధీ బ్రేక్‌ఫాస్ట్ పథకంలో పనిచేస్తున్న పాల సిబ్బందిని విద్యాశాఖకు బదలాయించేలా కృషి చేస్తున్నట్టు మంత్రి మల్లాడి కృష్ణారావు అన్నారు. తన స్వగృహంలో పాల సిబ్బందిని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. పాన్‌లెట్ నుంచి విద్యాశాఖకు బదలాయించడంతో పాటు కనీస వేతనాలు రూ.7,354 ఇచ్చేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. యానాంలో ఉన్న సుమారు 40 మంది సిబ్బంది ఆయా పాఠశాలల్లో పనిచేస్తున్నారని, వీరి సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామన్నారు.



శంకర జయంతోత్సవాల్లో పాల్గొన్న భక్తులు

## ఘనంగా ఆదిశంకరాచార్యులు జయంతోత్సవం

**యానాం, ఏప్రిల్ 20:** ఆది శంకరాచార్యుల జయంతోత్సవాలను యానాంలో ఘనంగా నిర్వహించారు. శివాలయంలో ఉదయం 8 గంటలకు గురుదత్తా బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో జయంతోత్సవాలను నిర్వహించారు. శివాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి కాకినాడకు చెందిన డాక్టర్ కాల నాథ భట్ల వెంకట రామశాస్త్రి హాజరై శంకర భాగవత్పాదుల గురించి ప్రవచనం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులతో పాటు గురుదత్తా బ్రాహ్మణ సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగులకు ఆరోగ్యబీమా పథకం అమలు

**యానాం, ఏప్రిల్ 20:** పుదుచ్చేరి రాష్ట్రంలోని విశ్రాంత ఉద్యోగులకు ప్రభుత్వ ఆరోగ్య బీమా పథక అమలుకు శ్రీకారం చుట్టింది. దీనికి సంబంధించి పుదుచ్చేరి ప్రభుత్వం శుక్రవారం జీవో విడుదల చేసింది. ఈ పథకం మే 1వ తేదీ నుంచి అమలులోకి రానుంది. మూడు సంవత్సరాల పాటు ఇది కొనసాగనుంది. ఇన్సూరెన్స్ కంపెనీ, ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్న ఆసుపత్రులలో దేశంలో ఎక్కడైనా ఈ పథకం ద్వారా వైద్యసేవలను విశ్రాంతి ఉద్యోగులు పొందే అవకాశం ఉంది. యానాం విశ్రాంత ఉద్యోగుల సంఘ ప్రతినిధులు కాపగంటి సూర్యనారాయణమూర్తి, మంగా సత్యనారాయణ, నామాడి అప్పారావు తదితరులు మంత్రి మల్లాడిని కలిసి సత్కరించారు.



విశ్రాంత ఉద్యోగులతో చర్చిస్తున్న మంత్రి మల్లాడి

ప్రభాతవార్త 21 APR 2018



శివాలయంలో శంకరాచార్యుని చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న వేదపండితులు

## ఘనంగా శంకరాచార్య జయంతి

యానాం, ఏప్రిల్20, ప్రభాతవార్త

యానాంలోని రాజరాజేశ్వరి సహిత రాజరాజేశ్వరస్వామి వారి ఆలయం(శివాలయం)లో శుక్రవారం స్థానిక గురుదత్త బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో ఆది శంకరాచార్యుని జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాలయంలో ఏర్పాటుచేసిన శంకరాచార్యుని చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసిన అనంతరం ప్రముఖ వేదపండితులు నాగాభట్ల బుజ్జి ఆధ్వర్యంలో పలు పూజా కార్యక్రమాలు వేదమంత్రాలతో ఘనంగా జరిపించారు. ఈ జయంతి కార్యక్రమంలో కాకినాడకు చెందిన కె.వెంకటరామశాస్త్రి పాల్గొని శంకరాచార్యుని గురించి వివరించారు. వేదుల సత్యనారాయణమూర్తి, టి.ఎస్.రాజేశ్వరరావు, కానగంటి రాంబాబు, తుపాకుల ప్రసాదరావు, నల్లం రాము, వంకాయల నరేంద్ర తదితరులు జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మంచినీటి చెరువులను పరిశీలించిన మంత్రి మల్లాడి

యానాం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

యానాం నియోజకవర్గంలోని మంచినీటి చెరువులను, కాలువలను శుక్రవారం పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు అధికారులతో కలిసి పరిశీలించారు. యానాం ప్రధాన మంచినీటి చెరువులైన నల్లచెరువులను, నీటిపంపింగ్‌ను పరిశీలించి అధికారులతో నీటిఎద్దడి తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. మంచినీటి కాలువనుంచి చెరువులోకి చేస్తున్న నీటిపంపింగ్‌ను పరిశీలించారు. అదేవిధంగా కాలువల వద్ద మోటార్లతో నీరు తోడుతున్న పనులను పరిశీలించారు. మంత్రి వెంట పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు, ప్రజాపనులశాఖ ఈ.ఈ.రామదాస్, ఏ.ఈ. ఎం.శ్రీనివాస్, అమీర్‌హుస్సేన్ తదితరులు ఉన్నారు. యానాంలోని మంచినీటి సమస్యపై కాకినాడలోని జిల్లా కలెక్టర్ కార్తికేయమిశ్రాను కలిశారు. యానాంలోని మంచినీటి చెరువులు పూర్తిస్థాయిలో నింపేవరకు కాలువకు నీటిని సరఫరా చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. వేసవిలో యానాంలో మంచినీటిఎద్దడి ఏర్పడకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని కోరారు. మంచినీటిని వృధా చేయవద్దని కోరారు



యానాం అధికారులతో చర్చిస్తున్న మంత్రి మల్లాడి కృష్ణారావు

విజయభాను 21 APR 2018

## కార్మికనాయకుడు ఈశ్వరరావు మృతి

యానాం : యానాం రైస్ మిల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు గుండవరపు ఈశ్వరరావు 45 మృతి చెందాడు. శుక్రవారం అరటికాయలంక గోదావరి ఒడ్డున మృతదేహం పడి ఉండటంతో స్థానికులు కోరంగి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో కోరంగి ఎస్ఐ సుమంత్ ఆధ్వర్యంలో పోలీసులటీం మృతదేహాన్ని పరిశీలించి ఒడ్డుకు చేర్చి పోస్టుమార్టం నిమిత్తం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృత దేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. కుటుంబ కలతవలనే మానసిక ఆందోళనకు గురై గోదావరిలో పడి మృతి చెంది ఉంటాడని పోలీసులు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. అరటికాయలంక స్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. గత ఇరవైఏళ్ళుగా కార్మికుల సంక్షేమానికి ఎనలేని సేవలు అందించి అకాలమరణానికి గురవ్వడం కార్మికులను కలచివేసింది. ఆయన మృతి వార్త వినినవెంటనే రైస్‌మిల్లులు అన్నీ సంతాపసూచకంగా మిల్లులను మూసివేసి ఇంజరంలోని ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు జరిగిన పరిస్థితిని తెలుసుకుని తీవ్రదిగ్భ్రాంతి చెందారు వారి కుటుంబసభ్యులకు తన ప్రగాఢసంతాపాన్ని తెలియజేశారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన మంత్రి మల్లాడి

యానాం : మంచినీటి చెరువులకు పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేసేందుకు చర్యలు చేపట్టాలని తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రాను పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు కలిసి విజ్ఞప్తిచేశారు. శుక్రవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆయన కలిసి యానాంలోని మంచినీటి చెరువుల్లో నీటి కొరతను సంబంధిత ఫోటోల ఆధారలతో కలెక్టర్‌కు వివరించారు. దీనిపై కలెక్టర్ నీటి విడుదలకు ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు ఇవ్వనున్నట్లు హామీ ఇచ్చినట్లు తెలిసింది. కలెక్టర్‌ను కలిసినవారిలో పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు, ప్రజాపనులశాఖ ఇఇ రాందాసు, ఎఇ మేడిశెట్టి శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

21 APR 2018

# మంత్రి మల్లాడిని సత్కరించిన విశ్రాంతి ఉద్యోగులు



యానాం/ప్రజాన్యూస్: ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల కోసం కంట్రీ బ్యూటర్ మెడికల్ ఆరోగ్యబీమా పథకాన్ని పుదుచ్చేరి రాష్ట్రంలో ప్రప్రథమంగా అమల్లోకి తీసుకొచ్చిన ఆరోగ్యశాఖా మంత్రి మల్లాడి కృష్ణారావును శుక్రవారం ఉదయం పలువురు విశ్రాంతి ఉద్యోగులు ఘనంగా సత్కరించారు. స్థానిక యర్ర గార్డెన్స్‌లో మంత్రి మల్లాడి స్వగృహంలో ఆయనను కలిసి కృతజ్ఞతలు తెలిపి సాలువాతో సత్క రించారు. ఈ స్కీముకు సంబంధించిన అంశాలుపై విశ్రాంతి ఉద్యో గులుతో మంత్రి మల్లాడి చర్చించారు. ఈ స్కీమ్ ద్వారా దేశంలో ఎక్కడయినా రూ.42లక్షల వరకు వైద్య సేవలను పొందవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉద్యోగులు మంగ సత్యనారాయణ, పెసల రామలింగేశ్వరరావు, నామాడి అప్పారావు, కాపగంటి సూర్య నారాయణ, సయ్యద్ హాభీబుల్లా, మదపాక రాజేశ్వరరావు తది తరులు మంత్రి మల్లాడిని కలిశారు.

## సమస్యను సానుకూలంగా పరిష్కరిస్తా: మంత్రి మల్లాడి



యానాం/ప్రజాన్యూస్ : అద్దెదారులు ఎదుర్కొంటున్న సమస్యను సానుకూలంగా పరిష్కరిస్తానని మంత్రి మల్లాడి కృష్ణారావు హామీ ఇచ్చారు. యానాం మునిసిపాలిటీ పరిధిలోని షాపులలో అద్దెకు ఉంటున్న వ్యాపారులతో పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు సమావేశం నిర్వహించారు. ఇటీవల యానాం మునిసి పల్ అధికారులు షాపులు ఖాళీ చేయాలని నోటీసులు జారీ చేయడంతో వారంతా మంత్రి మల్లాడిని ఆశ్రయించారు. ఈ నేప థ్యంలో స్థానిక క్యాంపు కార్యాలయం వద్ద షాపులలో అద్దెకు ఉం టున్న వారందరితో సమావేశం నిర్వహించి చర్చించారు. ఈ సంద ర్భంగా అద్దెకు ఉంటున్న వ్యాపారులంతా తమ పరిస్థితిని మంత్రికి వివరించారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందిం చారు. పుదుచ్చేరి అధికారులతో చర్చించి సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు చేపడతానని పేర్కొన్నారు. అయితే ప్రభుత్వ నిబం ధనలకు అనుగుణంగా పెంచిన అద్దెలను చెల్లించేలా సమావే శంలో చర్చలు జరిగాయి. పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మ ణ్యేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## యానాంలో కొవ్వొత్తుల ర్యాలీ



యానాం/ప్రజాన్యూస్ : చిన్నారి అసిఫాపై జరిగిన అత్యాచారాన్ని ఖండిస్తూ యానాంలో పలువురు నాయకులు, యువత గురువారం రాత్రి కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. యానాం బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎంఎ సిరాజుద్దీన్, షేక్ అబ్దుల్ నవాజ్ తదితరులు కొవ్వొత్తులతో యానాం పురవీధుల్లో ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. అభం శుభం తెలియని చిన్నా రులపై అత్యాచారాలకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షిం చాలని, అప్పుడే ఇటువంటి సంఘటనలు జరగకుండా ఉంటా యన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.దయా తదితరులు పాల్గొన్నారు.